నేడు 'కేశోరాం'లో గుర్తింపు సంఘం ఎన్నికలు

పాలకుర్తి, జూన్17: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్టు కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు మంగళవారం కర్మాగారం రెస్ట్ రూంలో జరుగనున్నాయి. కర్మాగారంలో పనిచేస్తున్న 803 మంది కాంట్రాక్టు కార్మికుల గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల కోసం నలుగురు ప్రధానకార్యదర్శి పదవికి బరిలో ఉన్నారు. పర్మినెంటు గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి ప్యానల్ తరపున నగునూరి రమేశ్, బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి తరపున మాదాసు శ్రీనివాస్, సామాజిక కార్యకర్త దేవీలక్ష్మినర్సయ్య తరుపున పొన్నవేటి సదయ్య, అడ్వకేట్ బుట్టి దామోదర్‌తరుపున కాల్వ నరేశ్ పోటీపడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి యాజమాన్యం పూర్తి ఏర్పాట్లు చేసింది. బసంత్‌నగర్ ఎస్ఐ. స్వామి బందోబస్తు ఏర్పాట్లుచేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్, ఫలితాలు ఉంటాయని ఎన్నికల అధికారి బీ డానియల్ తెలిపారు.

ఉరిశిక్ష విధించాలి

రామగిరి, జూన్ 17: సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద రైస్ మిల్లులో అభం శుభం తెలియని ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన కామాంధుడిని ఉరి తీయాలనీ, అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పరిహారంగా రూ.50లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆమె తండ్రికి ఏదైనా ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైస్ మిల్లుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులతో తక్కువ వేతనాలకు పనిలో పెట్టుకోవడంతో ఇలాంటి ఆకృత్యాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, కొక్కుల విద్యాసాగర్ S/o. మల్లయ్య, Age: 30, Occ: BUSINESS, H.No. 13-95, MEDARAM DHARMARAM PEDDAPALLI రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్ రెవెన్యూ. జిల్లా పెద్దపల్లి మండలము ధర్మారం, రెవెన్యూ గ్రామము బొమ్మారెడ్డిపల్లి గ్రామపంచాయతి ధర్మారం పరిధిలోని గల సర్వే నెంబర్: 236/ఉ/ఉ, లో భాశీస్థలము విస్తీర్ణము. 252.77 చ.మి॥లు సమానమునకు 213.32 చ॥మి॥ విస్తీర్ణమునకు హద్దులు.

తూర్పు : గొల్లపల్లి రాజయ్య గారి ఇల్లు నెంబర్ 4-89
పడమర : అమరపెల్లి చంద్రయ్య గారి భాశీస్థలము
ఉత్తరం : 12-00 వెడల్పు గల పబ్లిక్ రోడ్
దక్షిణం : కొమటిరెడ్డి భూంరెడ్డి గారి భాశీస్థలము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

EDUCATION

★ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ధర్మారం: నమాజ్ చేస్తున్న ముస్లింలు



పెద్దపల్లి కమాన్: బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

పెద్దపల్లి కమాన్, జూన్ 17 : జిల్లాలో బక్రీద్ వేడుకలను మస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. స్థానిక మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ మస్రత్, మోబిన్ తదితరులున్నారు.

ఓదెల, జూన్ 17: కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, కనగర్తి, గుంపుల గ్రామాల్లోని ఈరు చివర గల ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమాల్లో ముస్లిం మత పెద్దలు అమీన్‌బేగ్, తాజోద్దీన్, ఉస్సేన్, కరీంబేగ్, సర్వర్, జబ్బార్, సాహెద్ అలీ, అజార్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి, జూన్ 17 : మండలంలోని ఈద్గాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇక్కడ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు లాల్‌మహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫజులుల్లా, గౌష్‌పాషా, ఫకీర్ మహ్మద్, నాయకులు నన్నేసాహెబ్, అబ్దుల్ రహమాన్, సమదుల్లా పాల్గొన్నారు.

ధర్మారం, జూన్ 17: మండలంలో ముస్లిం మత పెద్ద జాఫర్ ఆలం ఖురాన్ బోధించారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ జహీర్, గౌరవాధ్యక్షుడు ఎండీ గౌస్, ప్రధాన కార్యదర్శి ఎండీ మిస్బా, కోశాధికారి ఎండీ యూనుస్, అబ్దుల్ ముజాహిద్, అబ్దుల్ షఫీ, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలాం, మండల్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, హఫీజ్, బాబా, హుస్సేన్, పాల్గొన్నారు.

ఓదెల: బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

మంథని, జూన్17: పట్టణంలోని ముస్లింలు బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని కూచిరాజుపల్లి మసీదు వద్ద ముస్లింలకు మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేశ్ రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ నాయకులు ఆయిలి ప్రసాద్, శశిభూషణ్ కాచే తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, జూన్ 17: మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్ద షోయబ్ ఆలం బక్రీద్ విశిష్టతను వివరించారు. రఫిక్, అహ్మద్ ఖాన్, ఇంతియాజ్, ముసాక్ రఫీక్, హబీబ్, షౌకత్ ఖాన్, ముఖిద్, మథిన్ ఖాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం/కాల్వశ్రీరాంపూర్, జూన్ 17: ముత్తారం, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని ఈద్గాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాయ్-బలాయ్ తీసుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఈపీ ఆపరేటర్ శిక్షణ ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, జూన్ 17: సింగరేణి ఆర్జీ-1 పరిధి ఉద్యోగుల అంతర్గత ఈపీ ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 18 నుంచి 20వ వరకు గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్జీ-1 ఎస్‌వోటూ జీఎం అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీటి సరఫరా, షామియానా, వెహికిల్ ట్రాక్ ఏర్పాటుతో ప్రాక్టికల్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా ఏర్పాట్లు ఉండాలని ఎస్‌వోటూ జీఎం రామోహ్మన్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇక్కడ ఏజీఎం పర్సనల్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జీఎం, అధికారుల బృందం

సీహెచ్ లక్ష్మీనారాయణ, పర్సనల్ మేనేజర్(కార్పొరేట్) ప్రకాశ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, అధికారులు జితేందర్‌సింగ్, దుర్గప్రసాద్, ఇక్బాల్ షరీఫ్ ఉన్నారు.

ఘనంగా గాయత్రీ మాత జయంతి వేడుకలు

గాయత్రీ మాత జపం చేస్తున్న పండితులు

మంథని, జూల్17: శ్రీ గాయత్రీ మాత జయంతి సందర్భంగా మంథనిలో సోమవారం శ్రీ గాయత్రి మాత మంత్ర జపంతో వేడుకలు నిర్వహించారు. శ్రీ శైలేశ్వర సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో వేద పండితులు, బ్రాహ్మణులు సామూహికంగా శ్రీ గాయత్రీ మాత మంత్రాన్ని జపించారు. సహస్ర జప కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్యేష్ట శుద్ధ నిర్జల ఏకాదశి రోజునే శ్రీ గాయత్రీ మాత జయంతి పర్వదినం రావడం ఎంతో శుభ సూచకమన్నారు. లోక కల్యాణార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా భక్త మార్కండేయ ఆలయ వార్షికోత్సవం

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, జూన్17 : భక్త మార్కండేయుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాక్షించారు. కాల్వశ్రీరాంపూర్ లో భక్తమార్కండేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలతో పాటు, ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని పద్మశాలీ కులస్తులు వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయరమణారావు హాజరు కాగా పూజారులు దత్తు, మహేశ్ శర్మ ఆధ్వర్యంలో ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మార్కండేయ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.మార్కండేయుని కరుణ కటాక్షాలతో వర్షాకాలంలో వానలు సమృద్ధిగా కురిసి, ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మార్కండేయుని అనుగ్రహంతో ప్రజలంతా చల్లంగా ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. మ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, కూనారం సహకార సంఘం చైర్మన్ గజవెల్లి పురుషోత్తం,మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, పద్మశాలి సంఘం నాయకులు, సబ్బని రాజమల్లు, గోళి సుధాకర్, గోళి రమణయ్య, ఒడ్నాల శ్రీనివాస్, ఖైరి కమార్, ఆడెపు శ్రీనివాస్, గోళి శ్రీకాంత్, సంతోష్, రాజయ్య, మహేశ్,రమేశ్, పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం ప్రతినిధులతో బొగ్గు పింఛన్‌దారుల భేటి

గోదావరిఖని, జూన్ 17: హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం గుర్తింపు సంఘం ప్రతినిధులతో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై బొగ్గు గని కార్మికుల పింఛన్‌దారులు భేటీ అయ్యారు. కోల్‌మైన్స్ పింఛన్ పెంచాలని, చమురు సంస్థల్లో విశ్రాంతి ఉద్యోగులకు ఇస్తున్న ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలన్నారు. కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం రూ. 8లక్షల పరిమితి వైద్య సేవలకు సరిపోవడం లేదని, నేటి ధరలకు అనుగుణంగా పరిమితిని పెంచాలన్నారు. రెండు నెలల క్రితం జరిగిన సీపీఆర్ఎస్ ట్రస్ట్ బోర్డు సమావేశంలోని నిర్ణయాలను అమలు చేయాలన్నారు. అనంతరం గుర్తింపు సంఘం ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతా రామయ్య, ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కు మార్, ప్రాతినిధ్య సంఘం కార్యదర్శి బీ జనక్‌ప్రసాద్, సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండం రాజ్ రామచందర్‌రావు, ఉప ప్రధానకార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్‌సీ రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం బాబురావు, మాజీ డైరెక్టర్ జేవీ దత్తాత్రేయులు, నర్సింగరావు, జీ కనకయ్య, పూర్ణ ప్రకాశ్, సాయిరాంగౌడ్, వెంకటరమణ, మాధవరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, మోటపలుకుల రమేశ్ ఉన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

గోదావరిఖని, జూన్ 17: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను సోమవారం గోదావరిఖనిలో హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇక్కడ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కనకయ్య, లీగల్‌సెల్ అధ్యక్షుడు కిరణ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రమ్య యాదవ్ ఉన్నారు.

కేజీబీవీని ప్రారంభించండి

రామగిరి, జూన్ 17: మండలంలోని పన్నూరు గ్రామంలో రూ.మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా పాఠశాలను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నాయకుడు ముల్కూరి శ్రీనివాస్ కోరారు. పాఠశాల భవనాన్ని సోమవారం సందర్శించారు. పాఠశాల భవన నిర్మాణం పూర్తయి ఏడానది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడం ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సెంటినరీకాలనీలోని సెక్టార్-3 పాఠశాల భవనంలోనే కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారు. ఆ భవనంలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ తమ చదువు కొనసాగించాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త భవనంలోకి మార్చాలని డిమాండ్ చేశారు.

క్రీడా స్థలానికి హద్దులు వేయాలి

ధర్మారం,జూన్ 17: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ సర్వే నంబర్ 476 లో క్రీడాస్థలానికి కేటాయించిన భూమికి హద్దులు వేయించాలని స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపులో యూత్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి శివకృష్ణ, సోగాల తిరుపతి, సభ్యులు కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. విలువైన భూమి అన్యాక్రాంతం కాకుండా, భవిష్యత్తులో ఆక్రమణ గురి కాకుండా రెవెన్యూ శాఖ ద్వారా తక్షణమే సర్వే చేయించి హద్దులు వేయించాలని విన్నవించారు. ఈ స్థలాన్ని చదును చేయించి క్రీడాసాధనకు అనుకూలంగా అనుగా మార్చాలని కోరారు. స్పందించిన విప్ లక్ష్మణ్ కుమార్ వెంటనే పెద్దపల్లి ఆర్డీవోతో ఫోన్ లో మాట్లాడి సర్వే చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరుపై హర్షం

ఓదెల, జూన్ 17: గూడెం గ్రామంలో వ్యవసాయ భూములతో పాటు బీరన్న దేవాలయం వరకు వెళ్లే రోడ్డుకు ఎమ్మెల్యే విజయరమణారావు నిధులు మంజూరు చేయించడంపై గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చిత్ర పటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. మట్టి రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, శారత- సంపత్, నాయకులు బోంగాని శ్రీనివాస్, డాక్టర్ రాజయ్య, వంగ శ్రీనివాస్, గడ్డం మొండయ్య, పడాల రాజు, మల్లారెడ్డి, రాము, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రావికంటి రామయ్య గుప్తా జయంతి

మంథని, జూన్17: మంథనిలో రావికంటి రామయ్య గుప్తా 88వ జయంతి వేడుకులను సోమవారం నిర్వహించారు. ప్రజా కవి మంత్రపురి వేమన రావికంటి రామయ్య విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేశ్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. రావికంటి రామయ్య స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ పాత్యాంశంలో చోటు దక్కించుకొని మంథనికే వన్నె తెచ్చిన మహానీయుడని కొనియాడారు. మంథని అంటే అంతులేని ప్రేమ అని, సరళమైన పదాలతో అర్థమయ్యే భాషలో అనువుగా కవిత్వం చెప్పడం తన ప్రత్యేకమని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ పాపారావు, వొడ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే ,ఆర్య వైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

విద్యుత్ ప్రజావాణిలో ఎస్ఈ బొంకూరి సుదర్శన్, డీఈలు, ఏడీఈలు

పెద్దపల్లి, జూన్17: విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నామని పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ బొంకూర్ సుదర్శన్ తెలిపారు. సోమవారం తన కార్యాయంలో డీఈలు, ఏడీఈలతో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి విద్యుత్ ప్రజావాణి దోహదపడుతుందన్నారు. జిల్లాలోని అన్ని ఏఈ సెక్షన్ కార్యాలయాలు, ఏడీఈ సబ్ డివిజన్ కార్యాలయాలు, డివిజన్, ఎస్ఈ కార్యాలయలలో విద్యుత్ ప్రజావాణి నిర్వహించి ఫిర్యాదుల స్వీకరించామని తెలిపారు. విద్యుత్ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి సర్కిల్ కార్యాలయంలో సాయంత్రం 3 -5 గంటల వరకు నిర్వహించి విద్యుత్ ప్రజావాణిలో 16 దరఖాస్తులు అందాయని తెలిపారు. పెద్దపల్లి ఏడీఈ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. డీఈలు తిరుపతి, ఏడీఈలు సత్యనారాయణ, రాజలక్ష్మి, సుగణయ్య, ఏఈలు బోంకూరు రవీందర్, చెరుకు రమేశ్, కోటేశ్వర్‌రావు, డీ రవిచందర్, స్నేహ, తివారి, అధికారులు పాల్గొన్నారు.

గనుల వేలానికి వ్యతిరేకంగా పోరాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

గోదావరిఖని, జూన్ 17: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ సంపదను ప్రజలకు చెందకుండా నూతన మైనింగ్ పాలసీని తీసుకువచ్చి గనుల వేలానికి పాల్పడుతోందని, గనుల వేలానికి వ్యతిరేకంగా సింగరేణిలో కార్మిక సంఘాలు ఉద్యమ పోరాటాలు చేపట్టాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) ప్రధానకార్యదర్శి ఐ కృష్ణ అన్నారు. సోమవారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన సంఘం రామగుండం రీజియన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015లో మహారాష్ట్రలో మినరల్ బ్లాక్‌ల వేలం ప్రక్రియ అమల్లోకి రాగా అప్పటి నుంచి దేశవ్యాప్తంగా 354 మినరల్ మేజర్ బ్లాక్‌లను వేలం వేశారన్నారు. ఇప్పటికి కోల్ ఇండియాలో అనేక బొగ్గు బాక్స్‌లు వేలంలోకి తీసుకురాగా సింగరేణిలో నాలుగు బ్లాక్‌లను వేలంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ వేలం విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించాలన్నారు. ఈ వేలంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే తామే వేలం చేపడుతామని కేంద్రం రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందని కేంద్రం వైఖరిపై కార్మిక సంఘాలు, ఇతర మైనింగ్ సెక్టార్‌లోని కార్మిక సంఘాలు ఉద్యమాలు చేపట్టి కేంద్రానికి బుద్ధి చెప్పాలన్నారు. ఇక్కడ టీజీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఈ నరేశ్, బి అశోక్, రీజియన్ నాయకులు ఎం కొమురయ్య, ఎన్‌సీ బాబు, పీ మొండయ్య, చంద్రయ్య, మల్లేశం, సంతోశ్‌కుమార్, వెంకటేశ్, రఘు, శ్రీనివాస్ ఉన్నారు.

భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలి

రామగిరి, జూన్ 17: భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓసీపీ-1,2 గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబీ లక్ష్యాల అంశాలపై చర్చించారు. ఆర్జీ-3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లక్ష్యాలను భద్రతతో సాధించాలనిఅందుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించుకొని చర్యలు చేపట్టాలన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కలిసికట్టుగా పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉపరితల గనుల్లో వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తికి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కాగా, ఆర్జీ-3 జీఎంగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా తనకు సహాయ, సహకారాలు అందించిన వివిధ గనుల, విభాగాల అధిపతులు, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫైనాన్స్ జీఎం శ్రీనివాసులు, ఎస్ఓటు జీఎం రఘుపతి, పీఓలు రాధాకృష్ణ, రమేశ్, రాజేందర్, వెంకటరమణ, చంద్రశేఖర్, కర్ణ, పద్మరాజు, రవీందర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వరరావు, శ్రీనివాస్, నాగరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పాటలు పాడుతున్న కళాకారులు

పారుపల్లిలో కళాజాత

ముత్తారం, జూన్ 17: మండలంలోని పారుపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఇంగ్లిష్ మీడియంలో బోధన, మధ్యాహ్నం భోజనం లాంటి సౌకర్యాలు ఉన్నాయని, పిల్లలు సర్కారు స్కూళ్లలో చదువుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఇక్కడ కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేశ్ గౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కట్కూరి శ్రీవల్లి పాల్గొన్నారు.

నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేస్తున్న సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

నేత్రదాతకు నివాళి

కోల్‌సిటీ, జూన్ 17: గోదావరిఖని లక్ష్మీనగర్‌కు చెందిన కాసర్ల అమృతమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నేత్రదాత సంస్మరణ సభ నిర్వహించారు. నేత్ర, అవయవ, శరీర దానంపై ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, ప్రచారకార్యదర్శి కేఎస్ వాసు, బెల్లకొండ శ్రీనివాస్, చంద్రశేఖర్ రాములు, డాక్టర్ లక్ష్మీవాణి, మగువ సభ్యురాలు చింతకింది సంతోష రెడ్డి అవగాహన కల్పించారు. నేత్రదాతకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. ప్రతి ఒక్కరూ అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలని కోరారు.